


పెద్ద కుటుంబాన్ని పోషించలేక చాలీ చాలని జీతంతో నలిగిపోతున్నాడు రామయ్య. తన పిల్లలు ముగ్గురూ, అకస్మాత్తుగా పైలోకానికి ప్రాణాలు విడిచిన తమ్ముని పిల్లలు ఇద్దరూ, విధవ చెల్లెలు కాయమ్మ, మేనకోడలు సుబ్బులు — ఇంతమందీ ఆ ఇంట్లో రోజులు నెట్టుకు వస్తున్నారు. పండుగ పబ్బాలు మరిచే పోయాడు రామయ్య. అందరి గొంతుకలు తడిసి కడుపుమంట చల్లారితే చాలనే నిరాశతో ఎప్పుడు పిల్లలు చేతికి వస్తారా అనుకుంటూ తన విధిని నిర్వహించడంలో నిమగ్నుడయ్యాడు రామయ్య. రామయ్య భార్య శేషమ్మ చాలా ఉత్తమురాలు. కష్టాలు కలకాలం కాపురం ఉండవు. "అయిన వాళ్ళను కాదంటే కాలం గడవడం కష్టం" అంటుంది ఎవరన్నా ఏదన్నా అంటే. ఉన్న కాస్త పొలంలో పండే గింజలు నెలకు చాలీ చాలని రాబడితో ఎలాగోలాగ సంసారాన్ని భారంగా నెట్టుకు వస్తున్నారు, ఆ దంపతు లిద్దరూ.

వంటిమీద చిన్న మెత్తు బంగారం లేక పోయినా సుబ్బులు చాలా అందంగా పెరిగి పెళ్ళికి సిద్ధంగా తల్లి గుండెలమీద కుంపటిగా ఉంది. కాయమ్మకు సుబ్బుల్ని చూడగానే చెప్పరాని ద్వేషం ఏర్పడింది. "నా ఖర్మ కాకపోతే ఆడపిల్లలంతా దీనిలాగే గడి కొరివిల్లా ఎదిగిపోతున్నారా వదినా? ఎప్పుడూ ఆ అద్దంముందు కూచుని ఆ దిద్దుకోడాలు ఒకటి. నువ్వన్నా కాస్త దండించవమ్మా! నా మాట లక్ష్యం లేదు దానికి?"

"ఆ ఏమిటమ్మా చాదస్తం. వయసులో అద్దం చూసుకోకపోతే ఇంకెప్పుడమ్మా?" అంటూ నవ్వులలోకి దింపింది శేషమ్మ.

"సుబ్బులుకు ఏదన్నా చూసి ముడి పడెయ్యి" అన్నది అన్నగారికి అన్నం వడ్డిస్తూ కాయమ్మ.

"తొందరేం? ప్రయత్నానికే భయంగా ఉందే. కట్నాల ఆశలు అంతు లేకుండా ఉన్నాయి. చూస్తాలే...." అంటూ నిస్త్రాణగా లేచి వెళుతూ ఆలోచనలో పడ్డాడు రామయ్య.

"ఇలాగో అన్నయ్యా! ఏ రెండో పెళ్ళివాడినో చూసి చెయ్యి. కట్నాల ఆశ ఉన్న వాళ్లు మనకు వద్దనే వద్దు."

## శ్రీమతి కొమ్మూరి పద్మావతీదేవి

"తొందరపడక మరీ, చూస్తానన్నాగా!" అంటూ నిదానంగా నవ్వుతూ నడిచి వెళ్ళాడు రామయ్య.

సుబ్బులు తలుపుచాటున నిలబడి తల్లి మాటలు విన్నది. కళ్లు ఎర్రపడ్డాయి. ముఖం కందిపోయింది. చెంపలమీదికి జారిన బొట్లను తీసుకుంటూ బిందె తీసుకుని బయలుదేరింది. గుమ్మం దిగుతూన్న సుబ్బుల్ని పిలిచాడు రామయ్య. ఖంగారుగా మామదగ్గరగా నిలబడింది సుబ్బులు. రామయ్య అటూ ఇటూ చూసి నెమ్మదిగా "నువ్వు నీళ్ళకు వెళ్ళకు. తెలిసిందా? కల్లుకొట్లో రౌడీ మూక ఉంది. గుమ్మం దాటి వెళ్ళకు సుబ్బులూ!" అంటూ లాలిస్తున్నట్టు నచ్చచెప్పి లోపలికి పంపాడు.

"ఏవిటే! మామయ్య అంటున్నాడు?" అన్నది తల్లి.

"ఏముందీ చెప్పడానికి. నువ్వే వెళ్ళి అడుగు" అంటూ బిందె విసురుగా ఎత్తి పడవేసి చేతులు ఊపుకుంటూ దుమ దుమ లాడుతూ లోపలికి వెళ్ళిపోయింది.

అన్ని రోజులలాగా ఆరోజునా రామయ్య ఇంట్లో భజన తెల్లవారింది. మబ్బు మసకల్ని పొగల్ని తరుముకుంటూ సూర్యభగవానుడు మంటలు కక్కుతూ పైకి వస్తున్నాడు. సూర్యునితో పాటు ఇరుగూ పొరుగూ రామయ్య ఇంటిచుట్టూ చేరారు. ఎవరికి తోచింది వారు అనడం రామయ్య విన్నాడు. అవమానంతో తలవంచుకుని సిగ్గుపడిపోతూ దొడ్లో బాదం చెట్టుక్రింద మంచం వేసుకుని కూచున్నాడు. పిల్లలంతా గుంపుగా చేరి ఏదో చెప్పుకుంటున్నారు. సందడి తగ్గి అంతా [illegible] దోవన వెళ్ళాక శేషమ్మా, కాయమ్మా రామయ్య దగ్గరగా కూచున్నారు.

రంగిగాడు చెప్పాడుగా ఆ కల్లుకొట్టుకాడ. దానికి నడుస్తున్నదంతా! నేను నమ్మలేక పోయాను. చెయ్యిజారి పోయింది....

"పోలీసులకు రిపోర్టుచేస్తే?"

"అల్లరి ఆగదు కాని కనపడ్డంటా. ఏం అధైర్యపడకు. మనం చేసేదేమీ లేదు నీ తలరాత, నా తలరాత అంతే!"

"ఎంతపని, ఎంతపని! ఎంత తెగింపు దానికి. నా కడుపున చెడపుట్టిందమ్మా వదినా!" అంటూ కాయమ్మ ఆపుకున్నా ఆగని మనోవేదనతో ఏడుస్తూ ఒక మూల కుప్పగా కూలిపోయింది.

రోజులు, నెలలు, గడిచి సంవత్సరాలు దాటుతున్నాయి. సుబ్బులు జాడన్నా తెలియలేదు. కాయమ్మ తప్ప అంతా సుబ్బుల్ని జ్ఞాపకానికే తెచ్చుకోవడం మరిచారు.

తెనాంపేటలో ఉన్న ఒక మురికి సందులో ఉన్న గుడిసెలోకి సుబ్బుల్ని పిలుచుకు వెళ్ళాడు రామస్వామి. ఆ వీధి మొదట్లో ఆపాలు అమ్ముకునే అలివేలు పరుగున వచ్చింది. ఇరుగూ పొరుగూ పిన్నా పెద్దా అంతా సుబ్బుల్ని చూట్టానికి గుడిసె ముందుకు రావడం రామస్వామి చూసి కసిరి పంపేశాడు.

"మంచి పిట్టనే పట్టుకువచ్చాడు. ఇంక దరిద్రం పోతుందిలే" అన్నది ఒక గొంతు వెకిలిగా నవ్వుతూ.

"ఊ. ఈ పికిలి పిట్ట దక్కేలేకదా? ఎవడో కొట్టుకపోడూ" అన్నది మరో గొంతు అతి ధీమాగా. సుబ్బుల్ని చూస్తూనే అలివేలు రామస్వామిని పరీక్షగా చూసి నడుంమీద చేతులు పెట్టుకుని ప్రశ్నార్థకంగా నిలబడింది.

రామస్వామి బీడీ వెలిగించి నవ్వుకుంటూ,



“మంచి పిట్టనే పట్టుక వచ్చావుగా” అన్నాడు [illegible]

“ఏండే నీ గొడవ. సినిమాల్లో చేరాలని వెంటపడి వచ్చేసింది. చేరిందా నీ పొయ్యి తిన్ని పారెయ్యడమే. ఏదీ కాస్త చిల్లరుంటే ఇయ్యి. ఏ కంపెనీకి నాన్న పిలుచుకుపోతా.”

“ఏం కంపెనీకి నిన్నూ నన్నూ రానిస్తారు. గూర్ఖాను చూసి రావడమే. పోనీలే, పిల్ల బాగుంది. సంపాదనకేం, అదే వస్తుంది” అంటూ సంచిలోని ఆకూ వక్కా తీసి ఇంత పొగాకుతో ఒక్కసారిగా నములుతూ సంతోషంతో సుబ్బుల్ని చూసి ఇంత చిల్లర మొగుని చేతుల్లో పడేసింది.

“ఇప్పుడేం తొందరా? పిల్లను ముస్తాబు చేసి పంపుతా ఆపక పో” అంటూ ఇచ్చిన చిల్లరను చెయ్యి దాపింగి అలివేలు.

బీడీ పొగ వదులుతూ నిర్లక్ష్యంగా నడిచి వెళ్ళాడు రామస్వామి.

జీవితమంటే ఏమిటో ఏమీ తెలియని సుబ్బులు గుడిసెనూ, గుడిసెల్లోని ఇళ్ళనూ, ఇరుగు పొరుగునూ చూసి దిగులుపోతూ ఏడ్చింది. అలివేలు ధైర్యం చెప్పింది. సుబ్బుల్ని కాపాడితానంది. పాడు పనులకు దారి చూపవద్దని. తను ఆ పనికి రాలేదని కాళ్ళమీద పడిన సుబ్బుకు ప్రాణం ఇస్తానని మాట ఇచ్చింది. రెండు రోజుల సఖ్యంతో సుఖం కడిగించి పొరుగింట్లో కాస్త పౌడరు తెచ్చి, ముస్తాబు చేసి రామస్వామితో సుబ్బుల్ని పంపింది అలివేలు. సినిమా కంపెనీలన్నీ తిరిగి తిరిగి వేషం లేదని నిస్త్రాణగా కాళ్ళ నొప్పులతో ఇల్లు చేరారు.

రామస్వామి చిరాగ్గా “ఒక్కటైనా సరిగ్గా పిల్లను చూస్తేనా? ఇసిరి కొట్టారు వేషం లేదని” అంటూ కోపంతో అపాలు నులిచి నలిచేశాడు, ఆకలి ఉండలేక. నీ చెవులకు ఉన్న కమ్మలు తీసి ఇయ్యి. మంచి ఫోటోలు తీయించి చూపిస్తా. ఫోటోలో బాగా మజాగా ఉన్నావా ఇంక వేషం వచ్చినట్టే” అంటూ బీడీ వెలిగించాడు. ఫోటో తీసే అతను ముఖం అటూ యిటూ తిప్పుతూ జుత్తు సవరిస్తూ వుంటే సుబ్బులు సిగ్గుతో చచ్చిపోయింది.

“అవన్నీ ఇక్కడ పనికిరావు. అంతా వదిలేసెయ్యి” అంటూ రామస్వామి కసురుకోగానే సుబ్బులు అసహ్యంతో తల ఎత్తి చూసింది. “ఇదే చాలా బాగా వస్తుం” దన్నాడు ఫోటో తీసిన అతను. వచ్చిన నాలుగు ఫోటోలు చూసుకుని తన అందానికి తనే సంతోషపడిపోయింది సుబ్బులు.

“ఇవి చూశాక నీకు వేషం రాకపోతే చూసుకో” అంటూ సంతోషంతో ఫోటోలను తిప్పి తిప్పి చూస్తూవుండగా అలివేలు ఆ పాలకుండ దింపి తొందరగా వచ్చి ఏవీ ఇలాతే. అమ్మో! ఎంత బాగున్నావే పిల్లా, వేషం వస్తుందే” అంటూ ఆపైన మాటలు రాక ఇంతలోగాని ఆకు వేసుకుని నములుతూ ఫోటోలు చేతిలోనే ఉంచుకొని సుబ్బుల్ని పరీక్షగా చూస్తూ నిలబడిపోయింది.

రామస్వామి ఫోటోలు తీసుకుని కంపెనీల చుట్టూ తిరిగి తిరిగి చక్కా వచ్చాడు నీరసంగా. ఆపాటూ కోపానూ ముందు పెట్టి ఎదురుగా కూచుంది అలివేలు. “అంతా శోష్యం కో, ఏమన్నారు?” “ఏమంటారే! ఇప్పుడేం వేషం లేదని కొందరూ, అడ్రసు ఇచ్చి వెళ్ళమని కొందరూ—ఏం చెప్పను?”

## బకాయి వసూలు

'ఇల్లు ఖాళీచేసి వెళ్ళమని చెప్పవలసి వస్తుంది. ఇప్పటికి మీరు ఆరు నెలల అద్దె బాకీపడ్డారు' అన్నాడు ఇంటి యజమాని.

'ఏమిటీ? అయితే ఇచ్చేవరకే వెళ్ళిపొమ్మంటారా? అలా ఎన్నటికీ జరగదు' అన్నాడు అద్దెకున్న ఆసామీ.

"అంతేలే. సుబ్బులూ! ఇలారా. ఆకలికి తినకపోతే ఎలాగాని? అన్నం లేదు. ఇవి తింటూ వుండు. కాఫీ పట్టుకొస్తా" అంటూ సుబ్బులు ముందర అప్పాలు పెట్టి బలవంతం చేసింది.

తడిఆరిన గొంతు, ఆకలిమంటలకు ఆ అప్పాలు కోరిన దెయ్యాలులా కనిపించాయి సుబ్బులుకు. రామస్వామి వెళ్ళగానే నేలమీద పడుకొని వెక్కి వెక్కి ఏడ్చింది సుబ్బులు. పొగపట్టి బూజుతో వేళ్ళాడే తాటాకు సుబ్బుల్ని దీనంగా చూసినట్టయి మరింత ఏడ్చింది. అలివేలు కుండలు కడిగి బోర్లిస్తూ సుబ్బుల్ని చూసి అక్కడే కూచుని అప్పాలు తినిపించి, ఇన్ని మంచినీళ్ళు అందిస్తూ "పిచ్చిదానా! ఈ సినిమా కాకపోతే ఇంక బతుకే లేదా? నువ్వు ఊఁ అన్నావంటే రూపాయలుకురిసిపోవ్వూ పిల్లా!" అంటూ సాగదీసుకుంటూ సుబ్బులు కన్నీళ్లు తుడవబోయింది.

"నాలుగు రోజుల్నుంచీ మాటే! నా ప్రాణం పోయినా అటువంటి పనికి ఒప్పకోను. వెంకటస్వామి మాట ఇస్తేనే గుమ్మం కదిలాను. కాదంటావా పోతాను" అన్నది అలివేలు పాదాలమీద పడి ఏడుస్తూ.

"ఎక్కడికి పోతావే పిల్లా!"

"వీధిలోకి బిచ్చానికి."

"వయసు పిల్లవి నిన్ను వదులుతారా పిచ్చిదానా! నిన్ను ఒంటరిగా వదిలేసా ఇన్నాళ్ళు. ఇదే భయం నాకు" అన్నది అలివేలు ఆవేశంతో. ఇంతలో ఎవరో గుమ్మంముందు ఆగి 'రామస్వామి' అనడం విని అలివేలు తొందరగా సుబ్బుల్ని లాగి మూలగా దాచి అడ్డుగా నిలబడి 'ఎవరూ?' అన్నది గట్టిగా.

"ఇదిగో ఈ అడ్రసు వేషం ఉంది. 6 గంటలకు వాను పంపిస్తా. ఆ పిల్లను తీసుకు రమ్మను" అంటూ చక్కా పోయాడు వచ్చిన అతను. అతను అటు వెళ్ళగానే అలివేలు చేతిలోని కాగితం కింద పడిపోయింది. సుబ్బులు అడుగు వెయ్యడంలో కాగితం సుబ్బులు కాలికింద పడడం అలివేలు చూసి అపశకునం అంటూ అది తీసి లెంపలు వేసుకుని ఇద్దరూ ఒక్కసారిగా నవ్వుకున్నారు.

సుబ్బులుకు వేషం వచ్చిన ఆనందంలో అప్పాలు పిండి కలపటం మరిచేపోయింది అలివేలు. రామస్వామి రాగానే సుబ్బుల్ని ముస్తాబు చెయ్యడంతో పని పూర్తి అయింది.

"మువ్వురా! చాలా వేషాలు కావాలట. నీకూ దొరుకుతుందేమో!" అన్నాడు రామస్వామి అలివేలు వైపు తిరిగి. వాను రాగానే ముగ్గురూ ఎక్కి కూచున్నారు. కుడికాలు పెట్టమని పోరుతూనే వుంది అలివేలు సుబ్బుల్ని. పదిమందితోపాటు సుబ్బులు రంగు పూసుకుని పావడా ఓణీతో ముస్తాబయింది.

అలివేలు ఆనందానికి అంతులేదు. అందరిలోకి నువ్వేనే ఆణిముత్యంలా ఉన్నావంది. అవతలవాళ్లు ఎంత పిలుస్తున్నా అద్దం ముందునించి కదిలిందికాదు సుబ్బులు. తన రూపానికి తనే మురిసిపోతూ ముంగురులు సవరించుకుంటూ అద్దం వదలలేక కదిలిందే కాదు. రామస్వామి కేకతో సుబ్బులు వెళ్ళక తప్పింది కాదు. రాజకుమార్తెకు సఖులుగా వచ్చిన పదిమందినీ చూసి డైరెక్టరుగారు సుబ్బుల్ని మాత్రం రాజకుమార్తె పక్కనే విసురుతూ నిలబడమన్నారు. ఏదో లోకంలోకి వెళ్ళి తిరిగివచ్చినట్టయింది సుబ్బులుకు. రామస్వామి జేబులో రూపాయలు ఘల్లుమన్నాయి.

అలివేలు చీపురుతో [illegible] వేసింది. ఆరోజున అన్నం వండింది అలివేలు. ముగ్గురూ సినిమా కబుర్లు చెప్పుకుంటూ కుండలోని అన్నం ఖాళీ చేసేశారు.

ఆ రాత్రి బయట పడుకున్న రామస్వామి లోపలికి నెమ్మదిగా రావడం సుబ్బులు చూసింది. భయంతో బిగుసుకు పోయింది. మెల్లగా వెతుక్కుంటూ సుబ్బులు పక్కన చేరాడు.

మీద చెయ్యి వెయ్యగానే సుబ్బులు తాచుపాములా బుసకొడుతూ లేచి నిలబడింది. సుబ్బులు తనది కావాలనే కామవాంఛతో మీదకి వెళ్ళబోయాడు రామస్వామి. "ముందుకు వచ్చావా జాగ్రత్త!" అన్నది సుబ్బులు ఆవేశంతో అతన్నించి వచ్చే వాసనలకు ముఖం తిప్పుకొని. "అబ్బో! [illegible] ఇంత పొగరా?" అంటూ [illegible] తగలనిచ్చాడు. సుబ్బులు అమ్మా అని అరవడంతో అలివేలు పులిలా లేచివచ్చి రామస్వామిని ఒక్కతోపు తోసి, "దిక్కుమాలినవాడు. పైసా దొరికేందా తాగి తందనాలు" అంటూ వుండగా రామస్వామి అలివేలు జుట్టుపట్టుకుని పొయ్యిలోని కర్రతో నాలుగు వేశాడు అడ్డం లెమ్మని. అలివేలు రామస్వామి జుట్టు పట్టుకుని ముఖం కందేటట్టు దవడలు వాయించి పడేసి ముఖంమీద ఇన్ని నీళ్ళు చల్లింది. సుబ్బులు బల్లిలా భయంతో మసిబట్టిన గోడమీద పడి ఏడ్చింది.

తెల్లారే తువాలు భుజాన వేసుకుని బయటకు పోయాడు రామస్వామి.

వయసు పిల్లకు ఈ బాధ తప్పదనీ, మగజాతే అంత అనీ అలివేలు సుబ్బులుకు ధైర్యం చెప్పింది.

రామస్వామి మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. వస్తూనే చేతిలోని పొట్లాన్ని సుబ్బులు ఒళ్ళోకి విసిరాడు. కూచున్న సుబ్బులు ఒళ్ళోపడ్డ పొట్లం చూసి అదిరిపడ్డది, ఇంకా భయపడిపోతూనూ. అలివేలు కడిగిన కుండలు తెస్తూ పొట్లం చూసి కుండల్ని కింద పెట్టి మసిచేతుల్ని మురికి చీరకు తుడుచుకుంటూ సుబ్బులు చేతిలోని పొట్లం తీసి విప్పింది. జాకెట్టుగుడ్డ, రిబ్బన్లు. సుబ్బులు [illegible]. రామస్వామి నవ్వుకుంటూ జేబులోకి చేతిని పోనిచ్చి ఇంకో పొట్లం తీసి విసిరాడు. అలివేలు కింద కూచుని సుబ్బులు దగ్గరున్న పొట్లం తీసి విప్పుతూండగా ఇద్దరి మధ్యన నవ్వుతూ కూచుని బీడీ వెలిగించాడు రామస్వామి. సుబ్బులు కన్నీళ్ళతో ఏడుస్తూ రామస్వామి కాళ్ళు పట్టుకుంది. "నా అనే వాళ్ళు లేనిదాన్ని. నువ్వే నా అన్నవి. నీ దగ్గరే పడివుంటా. నాకే ఆపదా రాకుండా కాపాడు. నాకే వేషం వచ్చినా ఆ డబ్బంతా నీదే. నీ పాదాల సాక్షి" అంటూ బావురుమన్నది. రామస్వామి మనస్సు కరిగింది. కళ్ళు చెమ్మగిల్లాయి. సుబ్బులు తలమీద చెయ్యి వేసి ధైర్యం యిస్తూ ప్రమాణం చేశాడు. సుబ్బుల్ని ఓదారుస్తూ ఒళ్ళోకి తీసుకొని కన్నీళ్ళు తుడిచింది అలివేలు. [illegible]

"వెంటనే డైరెక్టరుగారు రమ్మంటున్నారు" అన్న మాటలు విని ముగ్గురూ లేచి నిల్చున్నారు. సుబ్బులుకు ఆరోజు వేషానికి 25 రు. ఇచ్చారు. రామస్వామి సుబ్బులుకు నీడగా వెంటనే వున్నాడు.

మూడు నెలలో మూడు వేషాలు దొరికాయి సుబ్బులుకు. అదృష్టం కలిసిరావడంతో సుబ్బులుకు చాలా వేషాలు రావడం మొదలు పెట్టాయి. ఎంత లేదన్నా నెలకు [illegible] పైన రాబడి రావడంతో అలివేలు అప్పాలు

అమృతం మాకేసింది. తిండికీ గుడ్డకూ కరువు పోయి సుఖాలు కళకళలాడాయి. కొత్తగా వచ్చిన ఒక కంపెనీవాళ్ళు నెలకు రు. 150 లకు తీసుకున్నారు సుబ్బుల్ని. తెనాంపేట గుడిసె ఖాళీచేశాడు రామస్వామి. చిన్న ఇంట్లోకి మార్చాడు రామస్వామి. చిన్న నిలువుటద్దం ముందు సుబ్బుల్ని నించోపెట్టి ఏ రకంగా నవ్వాలో, నడుం వంపులతో వయ్యారంగా నడవాలో అన్నీ నేర్పుతూ వచ్చాడు రామస్వామి. చిటికెలో సుబ్బులు అన్నీ నేర్చుకుంది. చిల్లర వేషాలు వేసే సుబ్బులు, కథానాయకిగా కుదిరిపోవడంతో రామస్వామి అంతస్థు పెరిగింది.

రోజులు దొర్లిపోతూన్న కొద్దీ రూపాయలు దొర్లుతూ వచ్చిపడ్డాయి రామస్వామికి. డబ్బుతో ఏం కొనాలో, ఏం చెయ్యాలో తెలియక ఉక్కిరిబిక్కిరి అయారు ఆ దంపతు లిద్దరూ. సుబ్బులు అంతస్థు పెరగడంతో పేరు మార్చి శోభారాణిగా మారిపోయింది.

ఏ పత్రిక తిరిసినా శోభారాణి ఫోటోలు అనేకంగా అచ్చుపడ్డాయి. శోభారాణి వున్న సినిమాకు జనం విరగబడటంతో సినిమా కంపెనీల వారు శోభారాణి ఇంటిముందర మూగి పోయారు. రామస్వామి రేటు పెంచేశాడు. పెంచినకొద్దీ పేరు రావడంతో పేలుకు వేలు బాటరీలలా వచ్చిపడ్డాయి.

అంతా పెత్తనం రామస్వామిదే. ఇంట్లో పెత్తనం అలివేలుది. శోభారాణి జీవిత చరిత్రలో తండ్రిగా రామస్వామీ, తల్లిగా అలివేలూ ఫోటోలతో సహా పడిపోయి పేరు పొందారు. సుబ్బులంటే ప్రాణం ఆ దంపతులకు. కను రెప్పలా కాపాడుతూ సుబ్బుల్ని కనిపెట్టుకుని ఏం కావాలో చూసేటంతో తృప్తి పొందేవాళ్ళు.

రామస్వామి జీవితం మారిపోయింది. సొంత ఇల్లూ, కారూ, నౌఖర్లూ, బల్లలమీద భోజనాలు, గత జీవితం కలగా మారి అదృష్టం చేతికి వచ్చింది. రామస్వామి వేషం మారింది. పల్చని సిల్కు లాల్చీ, బెంగాలీ పంచకట్టూ, మెళ్ళో మెరిసిపోయే పచ్చని బంగారం గొలుసూ, చేతులకు రవ్వల ఉంగరాలు విడువకుండా చేతిలో ఖరీదయిన సిగరెట్టు డబ్బా. శోభారాణిని చూడాలంటే, రామస్వామి కనికరంమీదనే ఆధారపడి ఉందన్న సంగతి అందరికీ తెలుసు. అలివేలు మతిపోయినంత పిచ్చిదయింది. వెర్రిచూపు, అర్థంలేని మాటలు, మోయలేనంత బంగారం, ఎప్పుడూ చేతిలో వెండి తాంబూలం పెట్టె. అలివేలు, రామస్వామి కలిసి నడుస్తూంటే శోభారాణిని తలుచుకుని అంతా ఆనందంగా చూసేవాళ్ళు.

సుబ్బులు జీవితంలోనే మార్పు. అసలం, ఇంగ్లీషు, హిందీ నేర్చుకోడంతో ఉన్న కాస్త తీరికా లేకుండా పోయింది. తన్ను గురించి ఒక్క నిమిషం ఆలోచించుకోవడానికే అవకాశం లేకుండా పోయింది. తెల్లారి లేచింది మొదలు ఏ స్టూడియోలోనో నటించడం తప్ప నిత్యజీవితంలో తన జీవితం లేకుండా పోయింది. ఆ రోజు తాను నటించే పాటలో ప్రియుణ్ణి ఏవిధంగా చూడాలో, కళ్లు విప్పుతూ వయ్యారంగా ప్రేమ కురిపించాలో ఇదే ఆలోచన తప్ప ఇంక దేనికీ ఆలోచించే అలవాటే నశించిపోయింది. శోభారాణి ఫోటోలకోసం తిరిగే పత్రికల వారి కెమెరాలు రామస్వామికి ఫోటోలు తీపియ్యడంతో తృప్తిపడ్డాయి. అమితమైన కీర్తి, ధనం ఇవే సంపాదించుకుంది సుబ్బులు. వెయ్యి కళ్ళతో సుబ్బుల్ని నీడలా అంటి పెట్టుకుని కాపాడుతూ వస్తున్నాడు రామస్వామి. రెప రెపలాడే పంచకట్టుతో సిగరెట్టు పొగ వదులుతూ, మెరిసే ఉంగరాలతో చేతిని అలా విసురుతూ అందరికీ విష్ చేస్తూ రాజ ఠీవిగా నడిచి వచ్చేవాడు రామస్వామి సెట్టుమీదికి. పేరున్న పెద్ద లంతా రామస్వామిని ఆప్యాయంగా పలకరిస్తూ ఓరకంటితో సుబ్బుల్ని చూసేవాళ్ళు.

ఆ రోజున షూటింగుకు సెట్టుమీదికి వచ్చింది సుబ్బులు, డైరెక్టరుగారు పిలవగానే. తల్లి జబ్బుతో బాధపడుతూ చచ్చిపోతూందని, ఏగినాలని వివరించి చెప్పారు. లైట్లు వెలిగాయి. కెమెరా ముందుగా వుంది. టేక్ అంటూ డైరెక్టరుగారు కాస్త ఆగి గ్లిసరీను అన్నారు. వద్దంటూ సుబ్బులు మూలుగుతూ మంచంమీద వున్న ముసలావిడను చూసింది. ఒక్కసారిగా తన ఊరూ, తన ఇల్లూ తల్లీ అంతా జ్ఞాపకానికి వచ్చారు. మాతృప్రేమ కోసం ఆ నిమిషం తపించింది సుబ్బులు. గుండెలు కొట్టుకున్నాయి. చేతులూ, పెదిమలూ వణికిపోయాయి. కుమిలిపోతూ అమ్మా అమ్మా అంటూ ఏడ్చింది సుబ్బులు. అద్భుతంగా నటించిందన్నారు. కృత్రిమ వాతావరణం మరిచి తల్లికోసం తపించిన సుబ్బులు మనస్సు ఎవ్వరికీ తెలియలేదు. షాటు అయి దీపాలు ఆరిపోయినా సుబ్బులు ఏడుస్తూ ఉండటంతో అంతా గాభరాపడ్డారు. రామస్వామి ఖంగారుగా డాక్టరుకోసం ఫోను చెయ్యడానికి వెళ్ళాడు.

కెమెరామాన్ సత్యం సుబ్బుల్ని చేతుల్లోకి తీసుకుని సోఫాలో కూచోపెట్టి ముఖం మీద నీళ్ళు చల్లి చేతి రుమాలుతో ముఖం అద్దుతూ, "కళ్లు తెరవండీ! ఈ కాస్త ఓవల్‌టీన్ తాగితే నీరసం తగ్గుతుంది" అంటూ చేతికి అందించాడు. అంతా చుట్టూ మూగారు. రామస్వామి పరుగున వచ్చి అందరినీ అడ్డులేవమని సత్యం చేతిలో ఉన్న గ్లాసు తాను అందుకుని సుబ్బులు నోట్లో కొద్దిగా పోస్తూ ఉండగా పత్రికలవాళ్లు కెమెరాలు తిప్పేశారు.

శోభారాణి అద్భుతమైన నటన—అంటూ మర్నాడు పత్రికల నిండా ఈ సంగతే పెద్ద పెద్ద అక్షరాలలో అచ్చయింది.

కారులో కూచున్న సుబ్బుల్ని ఓదారుస్తూ చేతి నాడిని చూసి, "అంతసేపా ఆ షాటు, నీరసం రాక ఏం చేస్తుంది?" అంటూ అరిచాడు రామస్వామి. అంతా ఖంగారు పడుతూ తెల్లబోతూ చూస్తూఉండగా కారు కదిలిపోయింది.

పేరులో మార్పు. నిత్య జీవితంలో మార్పు. దినచర్య జీవిత ఆదర్శం అంతా నశించి, నిరాశనే నీడగా చేసుకున్నట్లయింది సుబ్బులుకు. బుకింగులు వస్తున్నకొద్దీ నీరసించింది సుబ్బులు. రామస్వామి ధనాశతో అన్ని వేషాలకు ఒప్పుకోమని ఒత్తిడి చేయసాగాడు. సుబ్బులుకు దిక్కు తోచలేదు. పోస్టులో వచ్చే ఉత్తరాల కట్టలతో ఇల్లు నిండి పోతోంది. వాటికి జవాబు వ్రాసేందుకు ఒక ఆంగ్లో-ఇండియనావిడను కుదిర్చాడు. ఉత్తరాల మీద సంతకంచేసే తీరిక కూడా లేక సుబ్బులు ఒక్క నిమిషం తీరిక దొరికితే పట్టు పరుపులో మెత్తని దిండు మధ్యన ముఖం

### బాల వాక్కులు

తల్లికోసం వచ్చిన యిల్లాలితో మాట్లాడుతూ ఆ చెల్లి అరవింద యిలా అంది:

"మీ చంటిపాపాయి కులాసాగా వుందాండీ?"

"ఏం చెప్పనమ్మా — నాకు ఆడపిల్ల లేదమ్మా!"

"అయితే, మీ చంటాడు కులాసాగా వున్నాడా?"

"మగపిల్లవాడూ లేడమ్మా నాకు."

"అయితే, మీకు వున్నవాళ్ళెవరండీ?" అంది అరవింద కళ్ళుతిప్పుతూ.

## పొత్తు

ఇద్దరు సన్యాసులు ప్రక్క నే వున్న వేర్వేరు వనాంతరాల్లో నివసిస్తున్నారు. ప్రక్కను యింకొక సన్యాసి వున్నాడని యిద్దరికీ తెలిసినా యే వొక్కరూ కూడా రెండవవారిని యిరవై సంవత్సరాల వరకూ కలుసుకొని యెరుగరు. ఒక రోజున పెద్ద సన్యాసి చిన్న సన్యాసి వద్దకు వెళ్ళాడు. పది నిముషాల పాటు మాట్లాడి మొదటి సన్యాసి వెళ్ళిపోయాడు. పది సంవత్సరాలు పోయాక తిరిగి పెద్ద సన్యాసి చిన్న సన్యాసి యింటి తలుపు తట్టాడు.

"స్వాములవారా! ఏదేనా మరచిపోయారా?" అని అడిగాడు చిన్న సన్యాసి.

దాచుకుని కళ్ళు మూసుకుంటూంది. అలివేలు సుబ్బుల్ని పలకరించడానికే భయపడుతూ దూరంగా నిలబడి చూసి నౌఖర్లకు సంజ్ఞలతో ఆజ్ఞలు ఇస్తోంది.

"అమ్మాయ్! ఇవాళ షూటింగు కాన్సిల్ చేశావా? ఎందుకూ, నాకు చెప్పకుండా నువ్వు ఫోన్ చేశావా?"

"అవును నాన్నా! ఏం, మరి నిలబడలేకుండా ఉండే ఫోను చేశాను."

"నువ్వు చెయ్యకు తెలిసిందా? నాకు కావితే నే కబురు చేస్తా" అంటూ అధికారంగా అరుస్తూ వెళ్ళిపోయాడు రామస్వామి. సుబ్బులు గోడమీద శివధ్యానంలో మునిగిన పార్వతినే చూస్తూ పక్కమీద వాలిపోయింది.

ఒక వారం గడిచింది సుబ్బులు పరధ్యానం చూశాడు రామస్వామి. అడిగినదానికి జవాబు కూడా రాకపోవడం గమనించాడు. ఆ రోజున తెల్లవారింది. మామూలుగా పార్వతిని చూస్తూ పాలగ్లాసు తీసుకుంది సుబ్బులు. రామస్వామి తలుపు తోసుకుంటూ వచ్చి సుబ్బులు ఎదురుగా కూచుని పరీక్షగా చూస్తూ—"భద్రయ్యగారింటికి భోజనానికి వస్తానని ఫోను చేశావా?" అన్నాడు డబ్బాలో సిగరెట్టు తీసి వెలిగిస్తూ. పాలన్నీ తాగి గ్లాసు పక్కన పెట్టబోతూ చెయ్యి జారి గ్లాసును కింద విడిచింది సుబ్బులు. ఆ చప్పుడుకు అలివేలు, నౌఖర్లు అంతా పక్క వచ్చారు. "గాజు గ్లాసులో ఎందుకిస్తారు" అని కసిరాడు రామస్వామి. "అందులో నేగాని తాగనంటుందే నా తల్లి!" అన్నది అలివేలు వెండి పెట్టె తెరిచి ఆకులు తీసుకుంటూ, సుబ్బులు అలివేలు ముందు కూచుని, "ఇవాళ నువ్వు వెయ్యమ్మా జడ. ఎన్ని పూలన్నా పెట్టు నీ ఇష్టం" అన్నది పెదిమలు బిగించి కొంటెగా నవ్వుతూ. అలివేలు సంతోషంతో జడవేస్తూ కబుర్లు చెబుతూ ఉంది. రామస్వామి సిగరెట్టుమీద సిగరెట్టు వెలిగిస్తూ "అమ్మాయ్! భోజనానికి వెళతావా! చెప్పవేం?" అంటూ గద్దించాడు.

"ఏం వెళ్ళకూడదా? వెళితే ఏం?" అన్నది ముఖం చిట్లించి సుబ్బులు. "పిలిచిన చోటుకల్లా పోవడమే నన్నడక్కుండా. ఈ వేషం అంతా అందుకేనా? చాలు చాలు. పడివుండు. షూటింగు కాన్సిలు చేసి భోజనానికి వెళ్ళేంతవాళ్ళా వీళ్లు— నే ఫోను చేసేస్తా వద్దు. నే వెళతా" అంటూ లేచాడు డబ్బాతో సహా.

"వద్దు నాన్నా! భద్రయ్యగారి భార్యకు మాట ఇచ్చాను. వెళ్ళాలి."

"వీల్లేదు. నా మాట కాదనకు. అంతే!" అంటూ వెళ్ళిపోయాడు రామస్వామి.

అలివేలుకు నిత్యమూ జరిగే ఇలాటి గొడవలు మామూలు అయి నవ్వుతూ తాంబూలం వేసుకుంటూ సుబ్బుల్ని అలంకరిస్తోంది. రామస్వామి కారులో వెళ్ళడం చూసి సుబ్బులు ఫోను దగ్గరకు పరుగెత్తింది. ఏదో మాట్లాడింది. ముస్తాబయింది. కారు హారన్ వినగానే తొందరగా మెట్లు దిగి కారు ఎక్కింది.

3 గం. కారు దిగి మేడమీదికి వస్తున్న సుబ్బుల్ని చూసి పులిలాగా ఉరిమాడు రామస్వామి. సుబ్బులు నవ్వుతూ లోపలికి వచ్చింది. రామస్వామి నీడలా వెన్నంటిపోయాడు. "వద్దంటే వెళ్ళావా? నా మాట అంటే ఇంతకు వచ్చిందా?" అంటూ అరిచాడు నిలబడి.

సుబ్బులు తిన్నగా అతన్ని చూసింది నిర్లక్ష్యంగా.

"ఇవాళనుంచీ నీకు నామీద ఏవిధమైన హక్కూ లేదు. అధికారాలు, ఆజ్ఞలు చెయ్యకు తెలిసిందా? వెళ్ళు."

"ఆఁ ఇంతదాకా వచ్చిందా? కళ్ళు నెత్తికి వచ్చాయన్నమాట. ఏం! ఇలా పెచ్చు పెరిగిపోయావు? ఏం చేస్తానో తెలుసా! కళ్ళు కిందికి దింపి మాట్లాడు."

"ఇన్నాళ్ళూ కళ్ళు మూసుకునే పడి ఉన్నా. ఇవాళ తెరిచాను. ఈ జీవితం నాకు పరమ రోతగా ఉంది. ఇంక నే వేషాలెయ్యను. తెలిసిందా?"

"మానెయ్యవే. నాకేం! మన్నులో పడి పోతావు. అంతేగా, ఇంక నిన్నెవ్వరూ పైకి తియ్యనేలేరు."

"నీటిబుడగల్లాంటి ఈ జీవితాలు పడక తప్పదు. నాలాటివాళ్ళెంతమంది పడిపోలేదు. ఎప్పుడో ఒకప్పుడు పడక తప్పదుగా! అంతా ఏమయ్యారని? ఈ పాడు జీవితం నాకు వద్దనే వద్దు."

"అబ్బా! చాల ఉపన్యాసం ఇస్తున్నావే! ఇది కావాలనేగా లేచి వచ్చావు. ఎవడు నేర్పాడేం ఇదంతా. చెప్పు. ఎవడూ అంట. చెబుతావా నాలుగు తగలాలా?"

అలివేలు అరుపులు విని గుమ్మం దాటి లోపలికి వచ్చి నిర్ఘాంతపోయింది.

సుబ్బులు అలివేలు దగ్గరగా నిలబడి,

"ఇంక నన్నేం అనకు. నేను పెళ్ళి చేసుకున్నాను. ఒక ఇంటిదాన్నయాను. నామీద అధికారాలు చెల్లవు" అన్నది కన్నీళ్ళు నావుకుంటూ.

"పెళ్ళా! చేసేసుకున్నావా! నాకు మాట చెప్పకుండానే ఎవడా దుర్మార్గుడు?" అంటూ రామస్వామి సుబ్బులు చెయ్యిదాటి పోతోందన్న కోపంతో, ఆవేశంతో ముందుకు వచ్చాడు అలివేలుని తోసుకుంటూ.

సుబ్బులు భయంతో మెట్లవైపు పరుగెత్తింది.

కాలుజారి కింద పడిపోయిన సుబ్బుల్ని అప్పుడే లోపలికి వస్తున్న సత్యం చేతుల్లోకి తీసుకున్నాడు.

"సత్యం!" అంటూ అతని గుండెల్లో తల దాచుకుంది సుబ్బులు. రామస్వామి అటువైపు చూడలేక ముఖం తిప్పుకుని దుసదుసలాడుతూ బయటికి వెళ్ళిపోయాడు.

"శోభా!" అంటూ తలమీద చెయ్యి వేశాడు సత్యం.

"శోభను కాదు. నా పేరు సుబ్బులు!" అన్నది కళ్ళు పెద్దవిచేసి నవ్వుతూ సుబ్బులు.

అలివేలు అల్లునికి మర్యాదలు చేయాలనే తొందరలో సుబ్బులు పడిన సంగతి సినీమాలోని పాటులా మరచి నవ్వుకుంటూ ఇటూ అటూ హడావిడిగా తిరుగుతోంది.

పార్వతినే చూస్తూ ధ్యానంలో కళ్ళు మూసుకుంది సుబ్బులు. ★